ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.10.2024 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1) దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని రైల్వే స్టేషన్ ల పురోగతి...పార్లమెంట్ నియోజక వర్గాలలో చేపట్టిన రైల్వే పనుల అభివృద్ధిపై ఈరోజు సమావేశం జరిగింది.
2) గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు సూర్యాపేట జిల్లాలో పర్యటిస్తున్నారు. సమాచార శాఖ ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి కార్యక్రమాల ఫోటో ఎగ్జిబిషన్ ను గవర్నర్ తిలకించారు.
3) గత ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్ ను సరళీకరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు.
4) పోలీసుల సెలవుల విధానం మార్చాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల లో పోలీసు కుటుంబాలు ధర్నా నిర్వహించాయి.

---------

SCRLY MPS MEETING

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అభివృద్ధి చేస్తున్న రైల్వే స్టేషన్ ల పురోగతి, పార్లమెంట్ నియోకవర్గాల వారీగా రైల్వే పనుల అభివృద్ధిపై ఈరోజు సికింద్రాబాద్ రైల్ నిలయంలో సమీక్షా సమావేశం జరిగింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పార్లమెంట్ సభ్యులు పాల్గోన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు విలేకరులతో

మాట్లాడుతూ... మెదక్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన రైల్వే సమస్యలను వివరించినట్లు తెలిపారు. ఈదుల నాగులపల్లి రైల్వే స్టేషన్ ను చర్లపల్లి స్టేషన్ లాగ అభివృద్ధి చేయాలి అని విజ్ఞప్తి చేసినట్లు రఘునందరరావు చెప్పారు. కాగా ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఒక రైల్వే లైన్ వేస్తే హైద్రాబాద్ లో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుందని సూచించనట్లు రఘునందనరావు చెప్పారు.

PTC HYD 12-50

SRPT GOVERNOR TOUR

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు సూర్యాపేట జిల్లాలో పర్యటిస్తున్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను గవర్నర్ తిలకించారు. అనంతరం గవర్నర్ డి ఆర్ డి ఏ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి అక్కడ మహిళలు తయారుచేసిన వస్తువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లాకు చెందిన కవులు, కళాకారులు, అవార్డు గ్రహీతలతో జరిగిన సమావేశంలో జిష్ణు దేవ్ వర్మ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, శాసన సభ్యురాలు పద్మావతి తో పాటు జిల్లా కలెక్టర్ తేజ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పేరిణి నృత్యాన్ని ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు.

-

- పిటిసి, సూర్యాపేట్

PONGULETI ON DHARANI

గత ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్ ను సరళీకరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్ పర్యటనలో ఉన్న మంత్రి నిన్న సాయంత్రం అక్కడ విలేకరులతో మాట్లాడుతూ... ప్రస్తుతం

ఉన్న ధరణి పోర్టల్ లోని 35 కాలమ్స్ ను తొలగించి భూమి స్వభావం ఇతర వివరాలు తెలిసేలా పహాణీని 14 పట్టికలతో ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఇప్పటికే పోర్టల్ నిర్వహణ బాధ్యతను విదేశీ సంస్థ నుంచి స్వదేశీ సంస్థకు అప్పగించామని మంత్రి వెల్లడించారు. సియోల్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లోని మూసీ నది పునరుజ్జీవానికి ఒక మార్గం లభించిందని ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

DESK

TUMMALA ON BROKEN RICE

వచ్చే యాసంగి కల్లా నూకలను మలేసియాకు ఎగుమతి చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. ఆయన నిన్న మలేసియాలో ఆ దేశ పరిశ్రమల శాఖమంత్రి అబ్దుల్ ఘనీతో సమావేశం అయి రాష్ట్రంలో అయిల్ పామ్ సాగుకు సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ విస్తరణ అవకాశాలు, సాంకేతిక విధానాలపై అధ్యయనం కోసం మంత్రి ఆధ్వర్యంలోని బృందం నిన్న మలేషియా వెళ్లింది. మలేషియా మాట్రోయి చైర్మన్ - డాటో సెరి రీజల్ మెరికన్ ను కూడా మంత్రి తుమ్మల బృందం కలిసింది. మలేషియాలో నూకలకు చాలా డిమాండ్ ఉందని, తెలంగాణ నుంచి దీని సరఫరాకు ఉండే అవకాశాలను పరిశీలించి త్వరలోనే తెలియజేస్తామని డాటో సెరి చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంటనే స్పందించి హాకా మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. నూకల ఎగుమతికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ఆదేశించారు.

DESK

WGL KMC COURSES

వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలో వివిధ పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన వారు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్

కుమార్ రెడ్డి చెప్పారు. డిప్లమా ల్యాబ్ టెక్నీషియన్, అనస్థీషియా కార్డియాలజీ, డార్క్ రూమ్ అసిస్టెంట్, డయాలసిస్, డెంటల్ అసిస్టెంట్, మెడికల్ ఇమేజింగ్ టెక్నాలజీ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు www. tgpmb. telangana.gov.in వెబ్సైట్ లో వివరాలు తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

PTC WGL

SRD SUGAR FARMERS

సంగారెడ్డి జిల్లాలో చెరకు టన్నుకు 4 వేల 500 రూపాయలు ఇవ్వాలని చెరుకు రైతులు డిమాండ్ చేశారు. జిల్లాలో చెరుకు రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అధ్యక్షతన ఈ రోజు సమావేశం నిర్వహించారు . చెక్కర కర్మాగార ప్రతినిధులు యాజమాన్యాలతో చర్చించి మద్దతు ధర ప్రకటిస్తామని కలెక్టర్ రైతులకు తెలిపారు. ఈసమావేశంలో షుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధులు, రైతు సంఘం నాయకులతో కలెక్టర్ చర్చించారు. చెరుకు మద్దతు ధర, కూలీల సమస్య, వాహనాల కొరత వంటి పలు అంశాలు సమావేశంలో చర్చకు వచ్చాయి.

PTC SRD

RJ SRCL POLICE FAMILY DHARNA

సెలవుల విధానం మార్చాలని, పని భారం తగ్గించాలని కోరుతూ సిరిసిల్ల అంబేడ్కర్ చౌరస్తాలో 17వ బెటాలియన్ పోలీసుల కుటుంబ సభ్యులు ఈరోజు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఉదయం నుండి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో ఉన్న పోలీస్ విధానాన్ని రాష్ట్రంలోనూ అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా

JGL POLIO VOICE BYTE

పోలియో వైరస్ 5 సంవత్సరాలలోపు పిల్లలను అత్యధికంగా ప్రభావితం చేస్తుందని.... ఇది పేగుల్లో చేరి నాడీ వ్యవస్థలోకి ప్రవేశించి పక్షవాతానికి కారణమవుతుందని జగిత్యాల జిల్లా

ఉప వైద్య అధికారు డాక్టర్ శ్రీనివాస్ చెప్పారు. జగిత్యాల జిల్లా లో పోలియో వ్యాధి నివారణకు చేపట్టిన కార్యక్రమాలను ఆకాశవాణికి వివరిస్తూ... డాక్టర్ శ్రీనివాస్

ఉప వైద్యాధికారి డా. శ్రీనివాస్ వాయిస్ బైట్

PTC JGL 10-37

ASFBD AMRUTH

మునిసిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పన కు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 పథకం కింద ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపాలిటీ ఎంపికైంది. దీనిలో భాగంగా మున్సిపాలిటీలో డ్రోన్ ద్వారా మున్సిపాలిటీని చిత్రీకరించడం, గత 10 సంవత్సరాల కాలంలో పట్టణంలోని వివరాలు, వచ్చే 20 సంవత్సరాల నాటికి ప్రజలకు అవసరమైన వాటిని గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేసేందుకు శాఖల వారీగా ఈ నెల 31వ తేదీలోగా నివేదికలు తెప్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలు ఉత్తర్వులు విడుదల చేశారు.

PTC ASFBD

NLG POLICE OPEN HOUSE

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్వానించి అక్కడివారికి పోలీస్ సిబ్బంది నిర్వహించే విధులు,విది నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, పోలీస్ డాగ్స్ బాంబ్ డిటెక్టర్ పరికరాలు, వాటి పనీతీరును వివరించారు.

PTC NLG 12-34